బక్క రవీందర్
ఎడిటర్
సెల్: 8501919707

తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
DAILY REPORT

తెలంగాణ ,ఆంధ్ర
విలేకరులు కావలెను
WANTED REPORTER'S
విలేకరిగా నాకు అవకాశం ఏవరైన ఇస్తే బాగుండు అనుకునేవారికి.ఆ అవకాశం మా డైలీరిపోర్ట్ తెలుగు దినపత్రిక మరియు టీవీ చానల్ మీకు ఇస్తుంది. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లలాకు, బ్యూరో లు, నియోజకవర్గాలు,మండలాల వారీగా కావలెను.
CONTACT US
www.dailyreporttelugu.com
+91 8501919707

సంపుటి: 1 సంచిక: 111 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ ఆదివారం 1-12-2024 వెల: 5/రూ -

నా ప్రాంత అభివృద్ధి, 25 వేల మంది యువతకు ఉపాధి కోసం కొడంగల్‌లో పారిశ్రామిక వాడ నిర్మించాలనుకున్నా. కానీ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు లగచర్లలో చిచ్చుపెట్టి అధికారులపై దాడులు చేయించారు. వాళ్ల మాయమాటలు నమ్మి అమాయక లంబాడాలు జైలుకు వెళ్లారు. మీ కుట్రలు, కుతంత్రాలకు నేను బెదిరేవాడిని కాదు. తోడేళ్లు, పులులు ఎన్నో చూశా.. మానవ మృగాలు మీరెంత? నేను ఆనాడే చెప్పాను వాళ్లని నమ్మొద్దని. లగచర్లలో కేసులు ఎదుర్కొంటున్న వారు నా దగ్గరకు వస్తున్నారు. ఒక్క కేసీఆర్‌కే గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉంది. మా పారిశ్రామిక వాడ కోసం 1,300 ఎకరాలు ఉండొద్దా? నాడు అధికారులపై దాడులు చేసి ఉంటే సాగర్ వంటి ప్రాజెక్టులు పూర్తయ్యేవా? అభివృద్ధి కోసం కొందరు నష్టపోక తప్పదు.

రైతు సంక్షేమం

కాంగ్రెస్ పేటెంట్

నాడు ఉచిత విద్యుత్ నుంచి నేటి బోనస్ దాకా తెచ్చింది మేమే

మహబూబ్‌నగర్: రైతు సంక్షేమం అంటేనే కాంగ్రెస్ పార్టీకి పేటెంట్ అని...వైఎస్సార్ హయాంలో ఉచిత విద్యుత్ నుంచి ఇప్పుడు వరి ధాన్యానికి రూ.500 బోనస్ దాకా ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. "ప్రధాని మోదీ వస్తారో.. మాజీ సీఎం కేసీఆర్ వస్తారో.. ఒక్కొక్కరుగా వస్తారో, అందరూ కలిసి వస్తారో... రండి... చర్చిద్దాం.." అని సవాల్ చేశారు.

చర్చిద్దాం.. మోదీ వస్తారా? కేసీఆర్ వస్తారా?: రేవంత్ సవాల్

లగచర్లలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు చిచ్చుపెట్టారు

వారి మాటలు నమ్మి అమాయక లంబాడాలు జైలుకు వెళ్లారు

మీ కుట్రలు, కుతంత్రాలకు నేను బెదిరేవాడిని కాదు..

తోడేళ్లు, పులులు ఎన్నో చూశా.. మానవ మృగాలు మీరెంత?

మేం తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం

పాలమూరు జిల్లా కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తామని వెల్లడి

రైతు పండుగ ముగింపు సభలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు

'మహా' సంకటం

ముహూర్తం ఖరారైనా మహా కొత్త సీఎంపై వీడని సందిగ్ధత

డిసెంబరు 5 సాయంత్రం 5 గంటలకు సీఎం ప్రమాణం

బీజేపీ నుంచే కొత్త సీఎం ఉంటారన్న అజిత్ పవార్

2లో

ఏఈఈ అక్రమాస్తులు

రూ. 200 కోట్లపైనే..!

రంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ అధికారి నిఖేశ్‌కుమార్ అవినీతి బట్టబయలు

2లో

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్ట్ చేసిన ఏసీబీ

బఫర్ జోన్లలో అనుమతులు..

అందుకు ప్రతిగా లంచాలుగా ఆస్తులు

19 ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగిన తనిఖీలు.. రూ. 17.73 కోట్ల ఆస్తుల గుర్తింపు..

బహిరంగ మార్కెట్‌లో వాటి విలువ రూ. 200 కోట్లపైనే

హైదరాబాద్/బండ్లగూడ: బఫర్ జోన్లలో నిర్మాణాలకు అక్రమంగా అనుమతులిచ్చి అందుకు ప్రతిగా లంచాలుగా ఆస్తులు పొందడంతోపాటు ఇటీవల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కి సస్పెండైన ఓ అవినీతి అధికారి బాగోతం బట్టబయలైంది. ఆదాయానికి మించి రూ. వందల కోట్ల ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై నమోదైన కేసులో రంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ విభాగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెరూర్ నిఖేశ్ కుమార్‌ను ఏసీబీ శవారం రాత్రి అరెస్ట్ చేసింది. అంతకుముందు శనివారం ఉదయం నుంచి రాత్రి దాకా ఆయన ఇల్లు, బంధువులు, స్నేహితుల ఇళ్లపై ఏసీబీ మెరుపుదాడులు చేసింది.

2లో

అటు ప్రేమ ఇటు వివక్ష

అదానీ, వయనాడ్ బాధితులపై మోదీ ద్వంద్వ వైఖరి

ప్రధానిపై రాహుల్‌గాంధీ విమర్శలు

కోజికోడ్(కేరళ): పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ పట్ల అమితమైన ప్రేమ చూపిస్తున్న ప్రధాని మోదీ కేరళలోని వయనాడ్ బాధితుల పట్ల వివక్ష కనబరుస్తున్నారని లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం తర్వాత కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ తొలిసారిగా సొంత నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా కోజికోడ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆమెతో కలిసి రాహుల్‌గాంధీ పాల్గొని ప్రసంగించారు.

టీజీఎస్పీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

డిసెంబర్ 7 నుండి సీఎం కప్ క్రీడా పోటీలు

మూడు దశల్లో సీఎం కప్ క్రీడా పోటీలు

క్రీడా పోటీలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి బ్యూరో, రవీంద్ర నవంబర్ 30 (డైలీ రిపోర్ట్):: డిసెంబర్ 7వ తేదీ నుండి తెలంగాణ ప్రభుత్వం

2లో

6న సరూర్‌నగర్ స్టేడియంలో

బీజేపీ సభ

హైదరాబాద్: కాంగ్రెస్ ఏడాది పాలనా వైఫల్యాలను ఎండగడుతూ డిసెంబర్ 6న నగరంలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో బహిరంగసభ నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. ఈ సభలో జాతీయ నేతలు పాల్గొనే అవకాశముందని పార్టీ వర్గాల సమాచారం.

రైతు సంక్షేమం కాంగ్రెస్ పేటెంట్

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు 'లగచర్ల'లో చిచ్చుపెట్టి అధికారులు, కలెక్టర్‌పై దాడులు చేయించారని... వాళ్ల మాయమాటలు నమ్మి అమాయక లంబాడాలు జైలుకు పోయారని పేర్కొన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో రైతు పండుగ అవగాహన సదస్సు ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించిన ప్రదర్శనలు, స్టాళ్లను తిలకించారు. అనంతరం జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. సీఎం రేవంత్ ప్రసంగం ఆయన మాటల్లోనే..

"బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఎలాంటి విమర్శలు చేస్తున్నారో ప్రజలు గమనించాలి. గత పదేళ్లలో కేసీఆర్ కేవలం సాగునీటి ప్రాజెక్టులు, కాంట్రాక్టర్ల కోసం రూ. 1.83 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. అందులో కాళేశ్వరానికే రూ. 1.02 లక్షల కోట్లు ఖర్చుపెట్టారు. కాళేశ్వరం నీళ్లతో రైతుల కాళ్లు కడుగుతానని చెప్పారు. కానీ సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ కుప్పకూలిపోయాయి. అదే కాంగ్రెస్ హయాంలో ఎప్పుడో కట్టిన జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, నెట్టెంపాడు, మంజీరా, ఎల్లంపల్లి భద్రంగా ఉన్నాయి. కాళేశ్వరం నుంచి చుక్క నీళ్లు రాకున్నా... వరుణుడి దయవల్ల 75 ఏళ్ల ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో, దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 లక్షల కోట్ల టన్నుల వడ్లు తెలంగాణలో పండాయి. వరి వేస్తే ఉరేనని నాడు కేసీఆర్ అన్నారు. ఈ రోజు వరి ధాన్యానికి బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమవుతున్నాయి. దానితో బీఆర్ఎస్ నేతల గుండెల్లో పిడుగులు పడుతున్నాయి. రైతు కుటుంబాలకు రుణమాఫీ చెక్కు అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చిత్రంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, మేఘారెడ్డి, అనిర్యుద్‌రెడ్డి, వాకిటి



శ్రీహరి, వీర్లపల్లి శంకర్, తదితరులు.

కేసీఆర్ రుణమాఫీ మిత్తీలకే పోయింది..

కేసీఆర్ మొదట ఐదేళ్లలో రూ.లక్ష రుణమాఫీ అన్నారు. నాలుగు విడతలు అన్నారు, మిత్తి తాను కడతానన్నారు. మళ్లీ 2018%-%23 వరకు లక్షన్నర రుణమాఫీ చేస్తానన్నారు. మొదటి నాలుగేళ్లు పైసా ఇవ్వలేదు. ఆఖరి ఏడాదిలో ఔటర్ రింగ్ రోడ్డును రూ. 7,500 కోట్లకు తెగనమ్మి మాఫీ డబ్బులు వేశారు. ఐదేళ్లలో వాళ్లు రుణమాఫీకి ఖర్చు చేసింది రూ. 11 వేల కోట్లే. అందులో రూ. 8,596 కోట్లు మిత్తిలకే పోయాయి. రైతులకు చెల్లించింది రూ. 2,500 కోట్లే. హరీశ్‌రావు ఇది విను.. లెక్కలు కావాలంటే మళ్లీ చెబుతాం.

సవాల్ చేస్తున్నా... ఎవరు వస్తారో రండి..

కేసీఆర్‌కు ఈ వేదికగా సవాల్ విసురుతున్నా. 25 రోజుల్లో రూ. 17,869 కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలో ఎక్కడైనా ఉందా నిరూపించండి. మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు మొత్తం రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. మోదీ వస్తారో.. కేసీఆర్ వస్తారో రండి. ఒక్కొక్కరుగా వస్తారో, అందరూ కలిసి వస్తారో రండి.. అసెంబ్లీలో చర్చిద్దాం. రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాది.. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన చరిత్ర మాది.. రైతు బీమా తెచ్చింది కాంగ్రెస్.. వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇచ్చింది కాంగ్రెస్. అసలు రైతు సంక్షేమమే కాంగ్రెస్ పేటెంట్. పని చేయడమే మాకు తెలుసు.. పనిలోపడి చేసింది చెప్పుకోలేకపోతున్నాం.

నాకీ పదవి ఆషామాషీగా రాలేదు..

కేసీఆర్.. పాలమూరు బిడ్డలు నిన్ను పల్లకీలో మోసి ఎంపీని చేశారు. పాలమూరు ప్రజలు ఆదరిస్తే సీఎం అయ్యానని చెప్పి పదేళ్లు మోసం చేశావు. నాడు పాలమూరును దత్తత తీసుకుంటా అన్నారు. కానీ పదేళ్ల పాలనలో ఈ జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇవాళ మేం నారాయణపేట%-%మక్తల్%-%కొడంగల్ ప్రాజెక్టు చేపడితే వద్దంటున్నావ్. కాళ్లలో కట్టెలు పెడుతున్నావ్. ఎందుకీ ద్వేషం. నేను రైతు బిడ్డగా కొండారెడ్డిపల్లి నుంచి బయలుదేరి రాష్ట్రానికి సీఎంగా ఇక్కడికి వచ్చా. నాకీ పదవి ఆషామాషీగా వచ్చింది కాదు. ఒక బాధ్యత. పాలమూరును దత్తత తీసుకున్న చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, రోశయ్య, కేసీఆర్ చేసిందేమీ లేదు. మేం అభివృద్ధి చేసుకోలేమా? నేను ఇక్కడే పుట్టినోడిని, ఇక్కడి మట్టిలో కలిసే వాడిని.. సీఎంగా ఉండి నా జిల్లాకు ఏమీ చేయకపోతే చరిత్ర

అటు ప్రేమ ఇటు వివక్ష

(మొదటి పేజీ తరువాయి)

"అందర్నీ సమాన దృష్టిలో చూడాలని మన రాజ్యాంగం ప్రబోధిస్తోంది. కానీ మన ప్రధానికి మాత్రం అవేం పట్టవు. అమెరికాలో అదానీపై కేసులు నమోదయ్యాక ఆయనను భారతీయులంతా ఒక నిందితుడిగా చూస్తుంటే ప్రధాని మోదీ మాత్రం ఆయనను ప్రత్యేకంగా చూస్తున్నారు. అమెరికాలో అదానీపై నేరాభియోగాలు నమోదైనా ప్రధాని మోదీ అస్సలు పట్టించుకోరు. ఆయనను నేరస్తుడు అని అమెరికా సంబోధించినా భారత ప్రభుత్వం ఆయనపై ఎలాంటి నేరాభియోగాలు మోపదు. అదానీపై ఇంతటి ప్రేమ ఒలకబోసే ప్రధాని కేరళలో ప్రకృతి విలయంతో సర్వం కోల్పోయిన వయనాడ్ బాధితుల బాధలను చెవికెక్కించుకోరు. అవసరమైన సహాయక సహకారాలు మద్దతు ఇవ్వాలనే ఆలోచన ఆయనకు లేదు. ఇలాంటి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ సమర్థవంతంగా ప్రజల కోసం పోరాడుతోంది. మన మీద నమ్మకంతో, కాపాడుతామన్న విశ్వాసంతో ప్రజలు మన వద్దకు వస్తున్నారు. వయనాడ్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు న్యాయం జరిగేంతవరకు పోరాడతా"అని అన్నారు. అంతకుముందు రాహుల్ వయనాడ్ మృతులకు నివాళులర్పించారు.

బీజేపీ, ప్రకృతి విపత్తు ఒక్కటే: ప్రియాంక

రాహుల్ తర్వాత ప్రియాంకాగాంధీ ప్రసంగించారు. "ప్రకృతి విపత్తు, బీజేపీ మధ్య చాలా పోలికలు ఉన్నాయి. రెండింటి శైలి ఒక్కటే. ప్రకృతి విపత్తు ఎలాగైతే తనకు నచ్చినట్లు చేస్తుందో బీజేపీ కూడా ఎలాంటి నియమనిబంధనలు, వివరణలు, ప్రజాస్వామ్యయుతవిధానాలను అవలంభించదు. బీజేపీ నుంచి ఎదుర్కొంటున్న రాజకీయసవాళ్లు అచ్చు కొండచరియలు విరిగిపడటం లాంటిదే. రాజకీయసమరంలో పాటించాల్సిన కనీస ధర్మాలనూ బీజేపీ పాటించదు. రాజ్యాంగబద్ధ సంస్థలనూ నాశనంచేస్తోంది. విధ్వంసకర అజెండాకు మాత్రమే బీజేపీ కట్టుబడి ఉంటుంది. వయనాడ్ ప్రజల మనిషిగా పార్లమెంట్‌లో మాట్లాడతా. ఇక్కడి వారి సమస్యలను ప్రస్తావిస్తా. సోదరుడు రాహుల్‌గాంధీపై చూపించిన ప్రేమను నాపైనా చూపించినందుకు మీకు రెండింతల ధన్యవాదాలు. గెలిచి ఇక్కడికొచ్చా. వయనాడ్ ప్రజల ఉజ్వల భవిత కోసం నా శాయశక్తుల కృషిచేస్తా"అని ప్రియాంక గాంధీ అన్నారు.

'మహా' సంకటం

ముంబై, నవంబరు30: మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా బీజేపీ నేతే అవుతారని ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ చెప్పారు. శివసేనతో పాటు తన పార్టీ నుంచి డిప్యూటీ సీఎంలు ఉంటారని తెలిపారు. అయితే ఇంకా మంత్రిత్వ శాఖల కేటాయింపులు జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యం కావడం మహారాష్ట్రలో కొత్తకాదన్నారు. 1999లో నెల రోజుల సమయం పట్టిందని అజిత్ పవార్ గుర్తు చేశారు. నవంబరు 23న ఫలితాలు రాగానే బీజేపీ సీఎంగా దేవేంద్ర ఫడణవీసకు అజిత్ పవార్ మద్దతు పలికారు. డిసెంబరు 5న సాయంత్రం 5 గంటలకు ముంబైలోని ఆజాద్ మైదానంలో మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వం కొలువుతీరబోతుందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బవ్‌నకులే తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని ఆయన వెల్లడించారు. అయితే ముఖ్యమంత్రిగా ఎవరు ప్రమాణం చేస్తారనేది మాత్రం చంద్రశేఖర్ వెల్లడించలేదు. మరోవైపు, ఢిల్లీలో బీజేపీ అధిష్టానంతో మహాయుతి నేతల సమావేశం తర్వాత ముంబై నుంచి తన సొంతూరు సతారాకు వెళ్లిపోయిన ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందేకు ప్రస్తుతం అనారోగ్యంగా ఉందని శివసేన వర్గాలు తెలిపాయి.

6న సరూర్‌నగర్ స్టేడియంలో బీజేపీ సభ

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వంపై చార్జ్‌షీట్ విడుదలలో భాగంగా 6 గ్యారంటీలు, 66 హామీల అమలుతీరు, ఒక్కొక్క గ్యారంటీ ప్రస్తావన, అది ఎలా ఆచరణకు నోచుకోలేదో వివరిస్తూ గ్రాఫిక్స్, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, వీడియో క్లిప్పింగ్‌లు తదితరాలను ప్రదర్శించనున్నారు. ఆదివారం నుంచి ఈనెల 5 దాకా కాంగ్రెస్ పార్టీ హామీల అమల్లో విఫలం కావడాన్ని ఎత్తిచూపుతూ రాష్ట్ర, జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిల్లో చార్జ్‌షీట్ల విడుదల, బైక్‌ర్యాలీలు, కాంగ్రెస్ గ్యారంటీల గారడీ.. ఆరు అబద్ధాలు 66 మోసాల పేరిట ఇంటింటికీ కరపత్రాల పంపిణీ, ఇతర రూపాల్లో ప్రచార కార్యక్రమాలను చేపట్టనున్నారు. అలాగే కాంగ్రెస్ ఏడాది పాలనపై, హామీల అమల్లో వెనకడుగుపై ప్రజల నుంచి ఫిర్యాదు పత్రాలను స్వీకరించనున్నారు. కాంగ్రెస్ ప్రతీ పథకం, ప్రతీ నిర్ణయం ప్రజల సంక్షేమానికి కాకుండా వారిని దోచుకోవడమే లక్ష్యంగా చేసుకుందని పేర్కొంటూ ఈ పత్రాన్ని బీజేపీ సిద్ధంచేసింది. కాంగ్రెస్ పార్టీ మహిళలు, యువత, రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకిచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను తమ ప్రచారం సందర్భంగా ప్రస్తావించాలని నిర్ణయించారు. డిసెంబర్ 5న రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రంగా చేపట్టిన కార్యక్రమాలకు ముగింపుగా 6న హైదరాబాద్‌లో సభను నిర్వహించనున్నారు.

డిసెంబర్ 7 నుండి సీఎం కప్ క్రీడా పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించి ఉన్నారు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శనివారం కలెక్టరేట్లో సీఎం కప్ క్రీడా పోటీలపై మండల ప్రత్యేకాధికారులు , వివిధ స్పోర్ట్స్ కమిటీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డిసెంబర్ 7, 8 తేదీలలో గ్రామస్థాయిలో సీఎం కప్ పోటీలు , డిసెంబర్ 10 నుండి 12 వరకు మండల స్థాయిలో, 16వ తేదీ నుండి 21 వరకు జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నిష్పక్షిక వాతావరణం లో జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి వివిధ శాఖల అధికారులు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయి ,మండల,మునిసిపల్ , జిల్లా లో జరిగే పోటీలకు విస్తృత ప్రచారం చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు .మండలంలోని యువజన సంఘాలు మహిళా సంఘాలు సభ్యులను క్రీడా పోటీల్లో భాగస్వాములను చేయాలన్నారు. అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు మహిళా ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజా ప్రతినిధులను, క్రీడా పోటీలకు ఆహ్వానించాలని సూచించారు. క్రీడా పోటీలకు అవసరమైన అన్ని సౌకర్యాలు మండల గ్రామస్థాయిలో కల్పించాలని క్రీడా ప్రాంగణంలో తాగునీటి వసతి, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు వచ్చేలా క్రీడా పోటీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి ఆర్ ఓ పద్మజ రాణి ,జిల్లా యువజన,మరియు క్రీడా శాఖాధికారి ఏం. ఖాసీం బేగ్ , సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు .

ఏఈఈ అక్రమాస్తులు రూ. 200 కోట్లపైనే..!

హైదరాబాద్ బండ్లగూడ జాగీర్‌లోని పెబెల్ సిటీ గేటెడ్ కమ్యూనిటీలోని ఆయన ఇంటితోపాటు 19 ప్రాంతాల్లో సోదాలు చేపట్టింది. ఈ సోదాల్లో కొల్లూరులో 15 ఎకరాల వ్యవసాయ భూమి, మొయినాబాద్‌లో 3 ఫాంహౌస్‌లు, విలాసవంతమైన 3 విల్లాలు, 5 నివాస స్థలాలు, 6.5 ఎకరాల వ్యవసాయ భూమి, ఆరు ఫ్లాట్లు, రెండు కమర్షియల్ స్థలాలకు సంబంధించిన పత్రాలను ఏసీబీ గుర్తించింది. వాటి విలువ రూ. 17,73,53,500గా వెల్లడించింది. అయితే బహిరంగ మార్కెట్‌లో ఆ ఆస్తుల విలువ రూ. 200 కోట్లపైనే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏసీబీ సోదాల సమయంలో పెద్ద మొత్తంలో ఖరీదైన వస్తువులు, విలువైన ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. బ్యాంకు ఖాతాలను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించాల్సి ఉందని తెలిసింది. మరోవైపు పలు రియల్ ఎస్టేట్ సంస్థలకు, నిఖేశ్‌కుమార్‌కు మధ్య జరిగిన లావాదేవీలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ముఖ్యంగా రాజ పుష్ప అనే రియల్ ఎస్టేట్ సంస్థలో ఆయనకు 56 ఆస్తులు ఉన్నట్లు పత్రాలు లభించాయి. అలాగే మరో సంస్థలో ఆయనకు చెందిన 26 ఆస్తుల పత్రాలు కూడా బయటపడ్డాయి.

రూ. లక్ష తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడి..

రంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ కార్యాలయంలో ఏడబ్ల్యూ సెక్షన్‌లో ఏఈఈగా పనిచేస్తున్న సమయంలో నిఖేశ్‌కుమార్ మరికొందరు అధికారులతో కలిసి మణికొండ, నేక్నామ్‌పూర్‌లో ఒక భవన నిర్మాణానికి అనుమతలిచ్చేందుకు రూ. 2.5 లక్షల లంచాన్ని తీసుకొనేందుకు ఒప్పందం చేసుకున్నారు. ఇందులో ముందుగా రూ. లక్షన్నర తీసుకున్నారు. ఈ ఏడాది మే 30న లంచం మొత్తంలోని మిగిలిన రూ. లక్ష తీసుకుంటుండగా ఈఈ కె.భన్సీలాల్, నిఖేశ్‌కుమార్ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.దీంతో నిఖేశ్‌కుమార్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఏసీబీ అధికారుల ప్రాథమిక దర్యాప్తులో లంచాల సొమ్ముతో నిఖేశ్‌కుమార్ పెద్ద మొత్తంలో ఆస్తులు కూడబెట్టినట్లు ఆధారాలు సేకరించిన ఏసీబీ అధికారులు ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదు చేసి తాజాగా సోదాలు చేపట్టారు.

టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మ్నొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు.

గురుకులాల వసతులపై చర్చకు సిద్ధమా!?

అభివృద్ధి చేస్తే బోథ్ శాసనసభ్యులు చర్చాకు రావాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో : గత పది సంవత్సరాలు గురుకుల విద్యాలయాలను అంధకారంలో నెట్టి నేడు రాజకీయ పబ్బం గడుపుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ గురుకులలా బాట పట్టిందని, చంపిన వాడే సంతాప సభ పెట్టినట్టు ఆ పార్టీ వైఖరి ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి ఎద్దేవ చేశారు.10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ ప్రచారం కోసం మౌలిక వసతులు కల్పించకుండా అద్దె భవనాల్లో గురుకులాలు ప్రారంభించి చాలీచాలని వసతులతో, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది లేకుండా గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర పన్ని నేడు మొసలి కన్నీరు కార్చడం విడ్డూరం అని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో పది నెలల్లోనే గురుకులాల విద్యార్థులకు 75% మేస్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిది, సకల సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలలను ప్రతి నియోజకవర్గానికి ఒకటి ప్రారంభిస్తూ 25 వేల మంది విద్యార్థులకు విద్యా అవకాశాలను సుగుమం చేస్తున్నామని ఇవి కానరాకుండా ఎక్కడో జరిగిన సంఘటనను బూచి చూయించి రాజకీయ పబ్బం గడుపుకోవడం మానుకోవాలని టిఆర్ఎస్ శ్రేణులకు హితవు పలికారు గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక శాసనసభ్యులు నేరడిగొండ జడ్పిటిసి గా ఉన్న సమయంలో నేరేడుగొండ కేజీబీవీ లో జరిగిన సంఘటన ఏం సమాధానం చెప్తారో, దమ్ముంటే తెలంగాణలో గురుకుల విద్యాసంస్థల పది సంవత్సరాల అభివృద్ధిని మా ప్రజ ప్రభుత్వం 11 నెలల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని స్థలం సమయం చెప్పి బోథ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రావలసిందిగా సవాల్ విసురుతున్నాం

శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ప్రాణమఠం ప్రాజెక్టు పనులు ప్రారంభం

శంకర్‌పల్లి నవంబర్ 30:(డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో రూ. పన్నెండు లక్షలతో నిర్మిస్తున్న ప్రాణ మఠం ప్రాజెక్టు పనులు శనివారం మోక్ష జ్యువెలర్స్ హైదరాబాదులో ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ, ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ స్వామి, ప్రాణ మఠం దాత రాపోలు లీలావతి వెండికి పూజ చేశారు. ప్రాణమఠం పూర్తి కావడానికి మూడు నెలల సమయం పడుతుందని మోక్ష జ్యువెలర్స్ యజమాని జగన్మోహన్ తెలిపారు. ఈ ప్రాజెక్టు మాకు రావడం చాలా సంతోషంగా ఉందని, చరిత్రలో మేము చేసిన పనులు మరకత శివాలయంలో జీవితకాలం ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

గిరిజన వసతి గృహం లో తహసిల్దార్ ఆకస్మిక తనిఖీలు

ఆహార పదార్థాలపై ఆరా.. కుళ్ళిన పదార్థాలు వండితే కఠిన చర్యలు

పప్పు ధాన్యాల నాణ్యతను పరిశీలించిన తహశిల్దార్ హిమబిందు

అనంతగిరి, నవంబర్30,(డైలీ రిపోర్ట్): మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర వసతిగృహం లో అనంతగిరి తహశీల్దార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం హాస్టల్ వార్డెన్ ను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు..ఆహార పదార్థాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... కుళ్ళిన పదార్థాలు వండితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పప్పు ధాన్యాలు నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు వండి విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. హాస్టల్ పరిశుభ్రత ఉంచుకోవాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మి సేవలు మరువలేనివి

7 ఏళ్లు రాయికోడ్ తహసీల్దార్ కార్యాలయంలో అర్, ఐ గా ఉద్యోగ వృత్తిని కొనసాగించి ఉద్యోగ వృత్తిని విరమణ తీసుకున్న అర్, ఐ ప్రభాకర్

30 ఏళ్లుగా అంకిత భావంతో పని చేసిన మంచి మనస్సున్న మనిషి

వృత్తినే దైవంగా భావించినా వ్యక్తి అర్, ఐ ప్రభాకర్

పదవీ విరమణ కార్యక్రమము

రాయికోడ్ నవంబర్,30 డైలి రిపోర్ట్ : గత 30 ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసిన ప్రభాకర్ 7 సంవత్సరాలు రాయికొడ్ మండల తహసీల్దార్ కార్యాలయంలో అర్, ఐ గా తన విధులను అంకిత భావంతో నిర్వర్తించి శనివారం రోజున తన ఉద్యోగానికి విరమణ తీసుకోవడం జరిగింది.నిరంతరం ప్రజల్లో ఉంటు ప్రజల సమస్యలను సామరస్యంగా పరిష్కారం చేసేవారు ఏమీ తెలియని రైతులు రాయికొడ్ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన శాంతియుతంగా సమాధానం ఇచ్చే వాడు, మండల ప్రజల మనస్సును గెలుచుకున్న మనిషి, అర్, ఐ ప్రభాకర్ ఎప్పుడు నవ్వుతూ అందరితో పాలకరించుకుంటూ నిత్యం సంతోషంగా ఉంటూ అందరినీ సంతోష పరిచే వ్యక్తి అలాంటి వ్యక్తిగా పేరు ప్రతిష్టలు సంపాదించుకొని చివరగా రాయికొడ్ మండల తహసీల్దార్ కార్యాలయంలో పని చేసి విరమణ తీసుకోవడం మండల ప్రజలకు ఇబ్బందిగా ఉన్నా మీరు ఎక్కడ ఉన్న సంతోషంగా ఉండాలని మండల ప్రజల ఆశీస్సులు ఉంటాయి అని మండల ప్రజలు ఆశీర్వదించారు.ఉద్యోగ విరమణ కార్యక్రమములో రాయికొడ్ తహసీల్దార్ సిబ్బంది పాల్గొని వీడ్కోలు తెలిపారు.

సింగాపురంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

శంకర్‌పల్లి నవంబర్ 30:(డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి మున్సిపాల్టీ సింగాపురం వార్డులో గల శివాలయంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ శనివారం వైభవంగా జరిగింది. పడిపూజ కన్నె స్వామి ముత్యం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురుస్వామి మడపతి చంద్రమౌళి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి భక్తి గీతాలు ఆలపించారు. శివాలయం మొత్తం అయ్యప్ప స్వామి నామ స్మరణతో మారు మోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముత్యం రాజమణి రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చైన్‌మెన్ మజీబ్ ఖాన్ పదవి విరమణ

శుభాకాంక్షలు తెలిపిన సహ ఉద్యోగులు

సంగారెడ్డి: నవంబర్ 30 (డైలీ రిపోర్ట్): సంగారెడ్డి జిల్లా సర్వే భూ కొలతలు విభాగంలో 1992 నుండి చైన్‌మెన్‌గా పారదర్శకమైన సేవలను అందించిన మజీబ్ ఖాన్ శనివారం నాడు పదవి విరమణ పొందారు ఈ సందర్భంగా సర్వే భూమికొలతలు,రికార్డుల కార్యాలయం ఉద్యోగులు అతడిని సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా కలిసి పనిచేస్తున్న సహ ఉద్యోగులు ముజీబ్ ఖాన్ పదవి విరమణతో భావోద్వేగానికి లోనయ్యారు.

శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా జగదీష్ చంద్రబోస్ జయంతి

ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో: ఇచ్చోడ మండల కేంద్రము లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల లో భారత శాస్త్రవేత్త జగదీష్ చంద్రబోస్ జయంతి ఘనంగా జరిపారు.జగదీశ్ చంద్రబోస్ ఫోటో కి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అదిలాబాద్ విభాగ శిక్షణ ప్రముక్ శ్రీ కలిమహంతి వేణుమాధవ్ గారు హాజరై ప్రసంగించారు.భారత శాస్త్రవేత్త లను స్మరించు కోవడం,వారి అడుగు జాడల్లో ముందుకు వెళ్ళడం మన భాధ్యత గా భావించాలి అని అన్నారు.జగదీష్ చంద్రబోస్ గారి ఆవిష్కరణ ల గురించి,రేడియో,వృక్ష శాస్త్రాల్లో ఆయన చేసిన పరిశోధనల గురించి విద్యార్థులకు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సామంపెళ్ళి సుదర్శన్,ప్రధానాచార్యులు మరాఠీ సంతోష్ కుమార్,ఆచార్యులు గాయత్రి,ఉషారాణి,భారతి పాల్గొన్నారు.

లక్కవరం గ్రామం పౌర హక్కుల దినోత్సవం

పౌర హక్కుల దినోత్సవం
SC,ST,CIVIL RIGHTS DAY

అనంతగిరి,నవంబర్30,(డైలీ రిపోర్ట్): మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఎస్సీ ఎస్టీ పౌర హక్కుల పై రెవెన్యూ పోలీస్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా నాయబ్ తహశిల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు వారి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వం సోదర భావం కులమత బేధాలు లేకుండా అందరూ కలిసి ఉండాలని చట్టానికి అనుగుణంగా పౌరులు ప్రవర్తించాలని తెలిపారు ఎస్సీ ఎస్టీలపై అంటరానితనంగా ప్రవర్తించిన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మారోజు నవీన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి త్రివేణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం.. మానసిక ఉల్లాసం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. అమీన్ పూర్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

పటాన్ చెరు (డైలీ రిపోర్ట్): క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని భీరంగూడ మండే మార్కెట్లో పండు టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీజన్ 8 రాష్ట్ర స్థాయి మ్యాట్ కబడ్డీ పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 8 సంవత్సరాలుగా అమీన్ పూర్ వేదికగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. స్వతహాగా క్రీడలు అంటే తనకు ఇష్టమని, కబడ్డీ అంటే అమితమైన ఆసక్తి అన్నారు.నియోజకవర్గ పరిధిలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. కబడ్డీ పోటీలకు రెండు లక్షల రూపాయల సొంత నిధులను అందజేశారు. భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రెండు రోజుల పాటు జరగనున్న పోటీలలో 60 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింహ గౌడ్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ దేవానంద్, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు శ్రీనివాస్ రెడ్డి, కబడ్డీ సంఘం ప్రతినిధి ఎల్లయ్య, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాజిల్లా యువ ఉత్సవ్ 2024

ఆంధ్రప్రదేశ్,నవంబర్ 30(డైలీ రిపోర్ట్): యువ ఉత్సవ్ కార్యక్రమం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా ప్రతిభా పాటవాలను వెలికి తీసేలా, దేశభక్తిని పెం పొందించేందుకు ఉప యోగపడుతుందని పెనమలూరు ఎమ్మెల్యే బొడె ప్రసాద్ అన్నారు. నెహ్రూ యువ కేంద్ర , కృష్ణా మరియు వి ఆర్ ఎస్సి జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి 'యువ ఉత్సవ్- 2024" కార్యక్రమం విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ డీమ్డ్ టు బి యునివర్సిటీ కాలేజీ ఆడిటోరియంలో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పెనమలూరు ఎమ్మెల్యే బొడె ప్రసాద్ మాట్లాడుతూ యువతరం సానుకూల దృక్పథంతో పోటీ ప్రపంచంలో రాణించాలన్నారు. ఉరకలెత్తే ఉత్సాహం చూపించే యువతను చూస్తే తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయన్నారు. విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ డీమ్డ్ టు బి యునివర్సిటీ వైస్ ఛాన్సలర్ పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే గెలుపోటములను సమానంగా స్వీకరించాలని యువతకు ఉద్బోధించారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని హితవు పలికారు యువ ఉత్సవ్లో భాగంగా ఇండియా 2047 నాటికీ దేశం ప్రపంచానికి దిక్సూచి లా ఉండాలన్నారు. అనంతరం విద్యా ర్థులు నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టు కున్నాయి. అనంతరం పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకులు వినోద్ కుమార్ జిల్లా అధికారులు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తేనే గుర్తింపు: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

శిక్షణ సివిల్ సర్వీసెస్ అధికారుల వీడ్కోలు సభలో కలెక్టర్

సంగారెడ్డి బ్యూరో రవీంద్ర , నవంబర్ 30 (డైలీ రిపోర్ట్): ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తేనే అధికారులకు గుర్తింపు వస్తుంది అని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఎం సి హెచ్ ఆర్ డి ద్వారా జిల్లాకు వచ్చిన 30 మంది శిక్షణ సివిల్ సర్వీసెస్ అధికారులు జిల్లాలోని వివిధ కొన్ని రోజులుగా ఆరు బృందాలు వారి ఏర్పడి శిక్షణలో పాల్గొన్నారు. వీరి శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం సంగారెడ్డి కలెక్టర్ లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సివిల్ సర్వీసెస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ట్రైనీ అధికారుల క్షేత్రస్థాయి పర్యటనల అనుభవాలను అర్థం చేసుకోవడం, వాటి ద్వారా జిల్లాలో అవసరమైన మార్పులను ఆవిష్కరించడం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి ముఖ్య ప్రాధాన్యతా అంశాలను తెలియజేశారు. వనరుల వినియోగం, సంక్షేమ పథకాల అమలు, గ్రామీణ ,పట్టణాభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. సివిల్ సర్వీసెస్ అధికారులు క్షేత్రస్థాయిలో జరిగే ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ,అభివృద్ధి పథకాల అమలులో సివిల్ సర్వీసెస్ అధికారులు కీలకపాత్ర వహించాలని సూచించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే అవకాశం సివిల్ సర్వీసెస్ అధికారులకు దక్కుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దేశాభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులకు కలెక్టర్ వివరించి జిల్లాలో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు మహిళా శక్తి సంఘాలు సంక్షేమ గురుకుల పాఠశాలను బస్తీ దావకానలు మున్సిపాలిటీ లు, డంప్ యార్డ్ లు వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమంలో భాగంగా సివిల్ సర్వీసెస్ అధికారులు తమ అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కెనరా బ్యాంక్18వ శాఖను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచన

సంగారెడ్డి బ్యూరో, రవీంద్ర నవంబర్ 30: సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి బై పాస్ వద్ద కెనరా బ్యాంకు తన 18వ శాఖను బ్యాంకు ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులు రైతులకు, ఎం ఎస్ ఎం ఈ, ఉపాధి, అన్ని ప్రాధాన్యత రంగాలకు ఎటువంటి అడ్డంకులు కల్పించకుండా ఖాతాదారులకు విరివిగా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను కోరారు. ఈ సందర్భముగా కెనరా బ్యాంకు వారు సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా పోతిరెడ్డి పల్లి జెడ్ పి హెచ్ స్కూల్ వారికీ నలభై నాలుగువేల ఏడువందల ఏడు రూపాయలు వెచ్చించి సౌండ్ సిస్టం ను అందించారు . ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బి శ్రీనివాస్ , జిల్లాలీడ్ బ్యాంక్ మేనేజర్ గోపాల్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు పొద్దుటూరు విద్యార్థి తేజేష్ ఎంపిక

శంకర్ పల్లి నవంబర్ 30:(డైలీ రిపోర్ట్): రంగారెడ్డి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ శంషాబాద్ లోని మండలంలోని నర్కుడ పాఠశాలలో ఓయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ నిర్వహించబడ్డాయి. ఇందులో 90 ఇన్స్పైర్ సైన్స్ ప్రాజెక్టుల నుండి 9 ఇంటిని రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్కు ఎంపిక చేయబడ్డాయి. కాగా అందులో రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం పొద్దుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎన్. తేజస్ ప్రాజెక్టు ఎంపిక అయింది. గైడ్ ఉపాధ్యాయుడు అశోక్ ను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు ఏర్పాటుపై పునరాలోచన చేస్తున్నాం

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

ఏలూరు, నవంబరు 30 (డైలీ రిపోర్ట్): బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో ప్రతిపాదిత నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు ఏర్పాటుపై పునరాలోచన చేస్తున్నామని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2 వేల కోట్లు అంచనా వ్యయంతో చేపట్టే నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు ద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అలాగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే భావనతో ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు తాను కృషి చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. అయితే స్థానిక ప్రజల మనోభావాలు , పలు సంఘాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ ఈ ప్రాజెక్టు ఏర్పాటు ప్రక్రియపై పునరాలోచన చేస్తున్నామని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధి చెందటానికి అవకాశం ఉన్నందున ఇప్పటి వరకు ముందుకు వెళ్లామని, ఏది ఏమైనా ఈ ప్రాజెక్టు విషయంలో స్థానికుల అభిప్రాయాలను గౌరవిస్తామని ఎంపీ తెలిపారు.

ములుగు జిల్లాలో మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు



మావోయిస్టులకు ఆదివాసుల ప్రాణాలంటే లెక్క లేదా?

ములుగు జిల్లా:(డైలీ రిపోర్ట్)నవంబరు 30: ములుగు జిల్లా ఏజెన్సీలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన కరపత్రాలు జిల్లాలో కలకలం రేపుతుంది..ఇటీవల ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన అన్నదమ్ములను గొడ్డలితో నరికి చంపిన మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసి ఐక్యవేదిక ములుగు జిల్లా పేరిట వాజేడు మండలం చెరుకూరు గ్రామ సమీపం లో రోడ్డుపై వెలిశాయి. ఈ కరపత్రాలను గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి విడిచి వెళ్లినట్లు తెలుస్తుంది మావోయిస్టుల స్వార్థప్రయోజనాల కోసం అమాయక పేద ప్రజలు బలైపోతున్నారని, మావోయిస్టులకు ఆదివాసుల ప్రాణాలు అంటే లెక్క లేదా?అని ప్రశ్నించారు.అమాయక ఆదివాసీ, గిరిజన, పేద ప్రజల ప్రాణాలు తీయడమే నీ ఉద్యమమా? అని ఆది వాసులను అడవికి దూరం చేయాలని చూస్తున్నారని కరపత్రాలలో పేర్కొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలు విజయవంతం చేయాలి: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

శంకర్‌పల్లి నవంబర్ 30:(డైలీ రిపోర్ట్): మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శంకర్‌పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమం అర్బన్ డేలో భాగంగా డిసెంబర్ 1 నుంచి 9 వరకు రోజువారి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar
HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707